పత్రికాప్రకటన కాకినాడ అక్టోబరు 13, 2019.

దేశానికి సేవ చేసిన మహానీయుల చరిత్రలు విద్యార్థులు చదివి వారిని స్ఫూర్తిగా తీసుకొని వారిలా కృషి చేసినప్పుడే అభివృద్ధి చెందుతారని జిల్లా కలక్టరు డి.మురళీధర్‌రెడ్డి తెలిపారు. ఆదివారంనాడు కాకినాడ కలక్టరేట్ స్పందన ప్రజావాణి సమావేశపు హాలులో బి.సి సంక్షేమ శాఖ ఏర్పాటు చేసిన మహర్షి వాల్మీకి జయంతి మహోత్సవ కార్యక్రమంలో కలక్టరు మురళీధర్‌రెడ్డి ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలక్టరు మాట్లాడుతూ విద్యార్థుల్లో ఆలోచనా విధానంను వృద్ధి చేసి పోటీతత్వంలో ముందుకు సాగేలా చర్యలు చేపట్టినప్పుడే అభివృద్ధిలో ముందుంటరన్నారు. మహానాయకులు నిస్వార్థంగా దేశానికి సేవ చేసి చరిత్రలో నిలిచినందున వారిని స్మరించుకోవడం జరుగుతుందన్నారు. మహర్షి వాల్మి గొప్పతనం చరిత్రలో నిలవడానికి మునులు చెప్పిన మాటలు విని పరివర్తన చెంది దొంగజీవితాన్ని విడిచిపెట్టి, తపసిద్దితో రామాయణంను రచించి అందరికి ఆదర్శంగా నిలిచారని కలక్టరు తెలిపారు. మన దేశంలో గాంధీ, అంబేద్కర్, పూలే, గౌతంబుద్ధుడు వంటి మహానీయుల చరిత్రలు చదివి వారు ఎలా మహానుభావులు అయ్యారో తెలుసుకొన్నామని, వారందరిలో కృషి, పట్టుదలతో సాధించవచ్చనే కామన్ ఫాయింట్ వారిలో ఉందన్నారు. వారు ఎన్నో శ్రమలు అనుభవించి విపరీతమైన జ్ఞానం సంపాదించారని కలక్టరు తెలిపారు. శ్రమ, పట్టుదలతో అనుసరించి నప్పుడే చరిత్రలో నిలిచి పోవడం జరుగుతుందన్నారు. పోటీలో పాల్గొని లక్ష్యం సాధించడానికి కృషి చేయాలని, లక్ష్యాన్ని సాధించడానికి తోడ్పాటు నందించి ప్రోత్సహించడం ప్రభుత్వం ఉద్దేశ్యం, బాధ్యత అని కలక్టరు తెలిపారు. పరుగు పందెంలో చేరిన తరువాత కష్టపడి శ్రమించి గెలవాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు వినియోగించుకొని అభివృద్ధి చెందాలన్నారు. డా.బాబాసాహెబ్ అంబేద్కర్ రోజుల్లో రిజర్వేషన్లు లేనప్పటికి పట్టుదలతో చదివి రాజ్యాంగాన్ని రచించి ప్రజలకు అంకితభావంతో సేవ చేసారని కలక్టరు మురళీధర్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వం ఎస్.సి, బిసి హాస్టల్స్, మంచి పాఠశాలలు ఏర్పాటు చేసి విద్యతో పాటు వసతి, తిండి, మౌలిక సదుపాయాలు కల్పిస్తుందని, వాటిని అందిపుచ్చుకొని విద్యార్థులు పోటీని స్ఫూర్తిగా తీసుకొని అభివృద్ధి సాధించడానికి కృషి చేయాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి పథకాలు, సబ్సిడీ రుణాలను అర్హులైన లబ్ధిదారులు తీసుకొని సక్రమంగా సద్వినియోగం చేసుకోని అభివృద్ధి పదంలో నడవాలని కలక్టరు మురళీధర్‌రెడ్డి తెలిపారు. ఏజెన్సీప్రాంతంలో సమస్యల పరిష్కారం చేయడానికి చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు చిక్కాలరామచంద్రరావు మాట్లాడుతూ వాల్మీకి వెనుకబడిన కులంలో పుట్టి మహర్షి అయ్యాడని ఆయనను స్ఫూర్తిగా తీసుకొని స్మరించుకోవల్సిన ఆవశ్యకత ఉందన్నారు. అదే విధంగా వేట, దోపిడిదారుడుగా జీవించి పరివర్తన చెంది రామాయణాన్ని రచించటానికి మూలపురుషుడు అయ్యాడని ఎమ్ఎల్‌సి తెలిపారు. సాధన చేస్తే దేనినైనా సాధించగలమని వాల్మీకి రుజువు చేసారని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్ఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ చరిత్రలో మరుగున పడి ఉన్న వాల్మీకి జీవితమే ఒక నిదర్శనమన్నారు. చారిత్రిక వ్యక్తులకు కులాలు ఆపాదించి మాట్లాడం సరైనది కాదని ఆయన తెలిపారు. ప్రతిభా ఎవరిసొత్తు కాదని కష్టపడి సేవ చేసి తోటి వారికి సహాకారమందించినవారు చరిత్రలో నిలిచారని ఎమ్ఎల్‌సి తెలిపారు. రచయిత తనపాత్రల ద్వారా ఇతరులకు స్ఫూర్తిధాయకంగా నిలిచేలా రచిస్తారని ఆయన చెప్పారు. కొన్ని వేల సంవత్సరాల క్రితం వాల్మీకి మహర్షి రామాయణం రచించారని దానినే మనం నాడు ఆచరిస్తున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమానికి బిసి సంక్షేమ శాఖ డిడి సిహెచ్‌హరిప్రసాద్ అధ్యక్షత వహించగా రిటైర్డ్ డిప్యూటీ కలక్టరు కె.జయరాజు, మోహనరావు ఇంజనీరు, ఎస్.పి ఆఫీసు సూపరింటెండెంట్ అనిల్ జాన్సన్, గుత్తులరమణ, రజకసంక్షేమ సంఘం ప్రతినిధి కోనేటి రాజు, నాయిబ్రాహ్మణసంఘంప్రతినిధిసుందరపల్లి గోపాలకృష్ణ, తదితరులు ప్రసంగించారు.

ఈ కార్యక్రమంలో కాకినాడ ఆర్‌డిఓ ఎజి.చిన్నికృష్ణ, జెడ్.పి సిఇఓ ఎమ్.జ్యోతి, బిసి కార్పోరేషన్ ఇడి ఎస్‌విఎస్ సుబ్బలక్ష్మి, సమాచారశాఖ డిడి ఎమ్.ఫ్రాన్సిస్, తదితరులు పాల్గొన్నారు. తొలుత వాల్మీకి మహర్షి చిత్రపటానికి కలక్టరు, తదితరులు పూలమాలు వేసి ఘనంగా జోహార్లు అర్పించారు.

( సమాచార శాఖచే జారీ)